జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు : 10



2

విద్యార్థులకు షూలు (బూట్లు) పంపిణీ చేసిన
## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

# మూసి డ్యాం సందర్శన

2

ఎస్పితో కలిసి ప్రాజెక్టు వద్ద సమస్యలు తెలుసుకున్న కలెక్టర్

లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి





సాగర్ ప్రాజెక్టుకు భారీగా
## కొనసాగుతున్న వరద ఉధృతి

2

ప్రాజెక్టు18 క్రస్ట్ గేట్ల ద్వారా,144864,
వేల క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల
ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,186258 క్యూసెక్కులు,
ఔట్‌ఫ్లో 186258,క్యూసెక్కుల నీరు దిగువకు
విడుదలవుతుంది..పాల పొంగుల కృష్ణమ్మ దిగువకు పరుగులు



8

## ఇద్దరు మంత్రులు ఉంటే తప్పేంటి

మాట ఇచ్చినప్పుడు తెలియదా
మేమిద్దరం అన్నదమ్ములం అని
మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి
రాజగోపాల్ రెడ్డి

7

## సోయిలేని జిల్లా మంత్రులు



5



## పురుష సిబ్బందితో సమానంగా మహిళ పోలీస్

మహిళా పోలీసు సిబ్బంది
బ్లూ కోల్ట్స్ విధులను
ప్రారంభించిన జిల్లా ఎస్పీ
జిల్లాలో పెట్రోలింగ్ బాధ్యతలు
నిర్వహించిన మహిళా
పోలీసులు



2

ఉపాధ్యాయులు
లేక నీరుగారుతున్న
## ప్రభుత్వ విద్యావ్యవస్థ

# మూసి డ్యాం సందర్శన

### ఎస్పితో కలిసి ప్రాజెక్టు వద్ద సమస్యలు తెలుసుకున్న కలెక్టర్

### లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





మూసి నీటి ప్రవాహం వల్ల కేతేపల్లి మండలం భీమారం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మూసి డ్యామ్ ను సందర్శించారు. నీటిపారుదల శాఖ ,ఇంజనీరింగ్ అధికారులతో మూసి ప్రాజెక్టు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, అలాగే ప్రాజెక్టు వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గేట్లకు సంబంధించి, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టు నుండి బయటికి పంపిస్తున్న నీటి వివరాలను అడగగా 13000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే ను తనిఖీ చేశారు.మూసి నుండి ఎక్కువ నీరు విడుదల చేసినా, లేదా ఎగువ ప్రాంతాలలో కురిసే వర్షం కారణంగా నీటి ప్రవాహం ఎక్కువైతే కాజ్ వే పై నుండి నీరు ప్రవహిస్తుందని, 20 వేల క్యూసెక్కులు మూసి నుండి వదిలినప్పుడు మాత్రమే సమస్య ఉత్పన్నం అవుతుందని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్, ఎస్ పి లు స్పందిస్తూ భీమారం లో లెవెల్ కాజ్ వే గుండా ప్రయాణం చేసే వారిని అవసరమైతే ముందుగానే అప్రమత్తం చేయాలని, భీమారం, కొప్పోలు నుండి రాకపోకలకు ఇబ్బందులు కలుగ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ప్రవాహం పెరిగినప్పుడు అవసరమైతే కాజ్ వే పై రాకపోకలు నిలిపివేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మూసి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .వెంకటరమణ, డిఇ చంద్రశేఖర్, జేఈ లు కీర్తి,కేతేపల్లి డి ఇ వాణి, ఎంపిడిఓ శ్రీనివాస సాగర్, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు లేక నీరుగారుతున్న ప్రభుత్వ విద్యావ్యవస్థ

### విద్యార్థులున్నా ఉపాధ్యాయులను నియమించడంలో నిర్లక్ష్యం

### పుట్టపాక ప్రాథమిక పాఠశాలకు సొంత ఖర్చులతో వాలంటరీ నియామకం

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి చేస్తా

### మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిన ఉపాధ్యాయులు లేక విద్యావ్యవస్థ నీరు గారి పోతున్నదని మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ జిల్లా నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్ విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 240 మంది విద్యార్థులు ఉన్న వారికి సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విద్యాసాగర్ అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకొని ఒక వాలంటరీని సొంత ఖర్చులతో నియమించి విద్యార్థులకు సహకారం అందించడానికి విద్యాసాగర్ ముందుకు వచ్చారు. మంగళవారం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తే పేద విద్యార్థులకు లాభం చేకూరుతుందన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. వెంటనే ఉపాధ్యాయుల నియామకం చేయాలని డిమాండ్ చేశారు. పుట్టపాక ప్రాథమిక పాఠశాలకు వాలంటరీ నియామకంతో పాటు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జరిగే క్రీడా పోటీలకు బహుమ తులను కూడా అందజేస్తానని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరయ్య, గ్రామ పెద్దలు దొంతగాని పెద్దలు, దొంతగాని అమరేందర్, పిట్ట రాములు, రాచకొండ గిరిబాబు, గాజుల మహేష్, జోక్ మహేష్, బోయిన మల్లేష్, ఈదుల విక్రం, పంకెర్ల వికాస్, ముంత సాయి, శ్రీశైలం, గాజుల సిద్దు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూలు (బూట్లు) పంపిణీ చేసిన ఎమ్మెల్సీ: తీన్మార్ మల్లన్న





**ఆత్మకూర్ ఎం ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**

తన సొంత నిధులతో ఆలేరు నియోజకవర్గ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు షూ (బూట్లు) పంపిణీలో భాగంగా మంగళవారం రోజున ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అదేవిధంగా తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నా కూతురు జన్మదిన సందర్భంగా ఆలేరు నియోజకవర్గ పేద విద్యార్థులు చదువుకునే అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరికీ కూడా ఈ షూ పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మండల విద్యాధికారి మహాదేవ రెడ్డి ఆర్ఎంఓ లావణ్య ఆత్మకూర్ మాజీ సర్పంచులు జన్నాయి కోడె నగేష్ బీసు చందర్ గౌడ్ ప్రతికంఠం పూర్ణచంద్రర్ రాజ్ యాస బుచ్చిరెడ్డి విద్యా కమిటీ చైర్మన్ సుగుణమ్మ అఖిలపక్ష నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సాగర్ ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి

ప్రాజెక్టు18 క్రస్ట్ గేట్ల ద్వారా,144864,వేల క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల

ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,186258 క్యూసెక్కులు,

ఔట్‌ఫ్లో 186258,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది

పాల పొంగుల కృష్ణమ్మ దిగువకు పరుగులు

**నాగార్జునసాగర్ ఆగస్టు12(ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది,మంగళవారం సాయంత్రానికి శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,186258 క్యూసెక్కులు, నీరు కొనసాగుతుంది, ప్రాజెక్టు18 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 144864 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదాల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ప్రస్తుతం ఇన్ ఫ్లో 186258,క్యూసెక్కుల నీరు కొనసాగుత ుండగా, ఔట్‌ఫ్లో 186258, క్యూసెక్కుల నీరు,మొత్తం అదే విధిగా దిగువకు విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం589.50 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 310.5510,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7086, క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 3788,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28420, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా1,800క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా 173284,క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# డీజే యజమానుల బైండోవర్

**-మునగాల సర్కిల్ సిఐ రామకృష్ణారెడ్డి**



**మునగాల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో డీ జే లు నిర్వహిస్తున్నటువంటి డీజే యజమానులను పోలీస్ స్టేషన్కు పిలిపించి మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి డీజే ఓనర్స్ అందరికి ఇకనుంచి మండలంలో వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మరియు పండగలు పెళ్లిళ్ల సమయాలలో ఎక్కడ కూడా డీజే సౌండ్లు పెట్టకుండా ఉండాలి అని మరియు డీజే లు పెట్టడం వల్ల వచ్చేటటువంటి అనర్థాలను అందరికీ వివరించి చెప్పడం జరిగింది. ఇకనుంచి ఎవరైనా డిజేలు పెట్టి, బైండోవర్ను ఉల్లంఘన చేస్తే వారు గవర్నమెంట్ కి ఐదు లక్షలు డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అని చెప్పి మొత్తం 12 మందిని మునగాల తహసిల్దార్ ముందు ఐదు లక్షల పోచికత్తుకు బైండోవర్ చేయనైనది. అన్ని పొలిటికల్ పార్టీల ముఖ్య నాయకులకు మరియు ప్రజాప్రతినిధులకు పోలీస్ వారి తరఫున ముఖ్య విన్నపం ఏమనగా దయచేసి మీ మీ గ్రామాలలో డీ జే లు పెట్టకుండా వారికి చెప్పడంతో పాటు ఒకవేళ ఎక్కడైనా డీజేలు పెట్టినట్లయితే వారికి సపోర్టుగా రాకూడదని విన్నవించుకుంటున్నామనీ అన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్**

**మునగాల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):-**



మునగాల మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఉండదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. మండల పరిధిలో అక్రమ వ్యాపారాలు, గుడుంబా తయారీ, ఇసుక అక్రమ రవాణా, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. చట్టం ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# రైతు బీమా దరఖాస్తు గడువును పొడిగించాలి

**ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ**



చిట్యాల ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): రైతు భీమా దరఖాస్తు గడువు ఈనెల 13 వరకు ముగుస్తుండట %శీ%తో అనేక మంది రైతులు నేటికీ పట్టాదారు పాసుబుక్కులు రాక వివిధ సాంకేతిక కారణాలతో దరఖాస్తులు చేసుకోలేకపోయారు. వెంటనే మరో 10 రోజులు రైతు బీమా దరఖాస్తు గడువును పొడగించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడే హరికృష్ణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ జన్మదిన వేడుకలు

**చిట్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు**

**జనగం రవీందర్ గౌడ్**

**చిట్యాల ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ జన్మదినం సందర్భంగా చిట్యాల లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, సూర్యాపేట జిల్లా మహిళా కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్, గిల కత్తుల రమేష్ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు, పోలేపల్లి వినయ్ కుమార్ గౌడ్, సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి, పంతంగి వెంకన్న గౌడ్ మండలాధ్యక్షులు, పొన్నం లక్ష్మయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుల, కాసుల సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి, ఉయ్యాల మల్లేష%శీ% పట్టణ అధ్యక్షులు, రేగుల గడ్డ నరసింహా గౌడ్ చిట్యాల పట్టణ గౌడ సంఘం నాయకులు, మునుకుంట్ల శ్రీనివాసులు గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, మాధగోని రమేష్ గౌడ్, నకరికంటి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను సన్మానించిన గౌడ సంఘము నాయకులు

**ఆత్మకూర్ ఎం ఆగస్టు 12( ప్రజా జ్యోతి)**



ఆత్మకూర్ మండలం లో శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న అదేవిధంగా సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరి శంకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ఆత్మకూరు గౌడ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ గౌడ సంఘం గౌరవ మండల అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ గౌడ సంఘం నాయకులు పరకాల నరసయ్య గౌడ్ చెరుకు శ్రీనివాస్ గౌడ్ లోడి రవి గౌడ్ బూడిద శేఖర్ గౌడ్ చిత్తార్ల అనిల్ గౌడ్ గారు నాతి మల్లికార్జున పాల్గొన్నారు..

## అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించిన వ్యక్తి ఏచూరి

**సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి 73వ జయంతి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస చారి**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) :**

భారతదేశంపై అమెరికా సామ్రాజ్యవాదాన్ని గట్టిగా వ్యతిరేకించిన వ్యక్తి మాజీ సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసాచారి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో, చిమిర్యాల గ్రామంలో మంగళవారం సీతారాం ఏచూరి 73వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏండ్లు పూర్తయిన ఇప్పటికీ అమెరికా తన సామ్రాజ్య విధానాలను దేశంపై రుద్దుతూ ఉన్నదని విమర్శించారు. సీతారాం ఏచూరి పార్లమెంటులో ఉండగా ఎప్పటికప్పుడు ప్రపంచ దేశాలలో వస్తున్న మార్పులను, అమెరికా సామ్రాజ్యవాద విధానాలను ఎండగట్టేవాడని గుర్తు చేశారు. దేశాభివృద్ధి కోసమే సీతారాం ఏచూరి కృషి చేసేవాడని తెలిపారు. ప్రస్తుతం అమెరికా తన వ్యాపార విస్తరణ దృక్పథంతోనే ఇతర దేశాలపై పన్నులు విధిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని ధ్వజమెత్తారు. సీతారాం ఏచూరి ఆశయాలను సాధించడానికి సిపిఎం పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు మల్లెపల్లి లలిత, సీనియర్ నాయకులు తుమ్మల




నర్సిరెడ్డి, దొంతగాని పెద్దులు, నాయకులు రాచకొండ కృష్ణ, కద్దాల భిక్షం, సుర్వి కృష్ణమూర్తి, సురవి కిరణ్, ఉడత గాలయ్య, గుంటోజు సుదర్శన చారి, దవుల జంగయ్య, మండల విశ్వనాథం, ఆరుట్ల రాజు, కొమ్ము మల్లేశం, దోనూరు లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, చెరుకుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి జయంతి

**సీతారామయ్య ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు**

ఆలేరు, ఆగస్టు 12(ప్రజా జ్యోతి): సీనియర్ సిపిఎం నాయకుడు, ఆర్థిక మేధావి సీతారాం ఏచూరి 67వ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీతారాం ఏచూరి బిజెపి వ్యతిరేక శక్తులన్నింటినీ ఐక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1975లో విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి, 1983లోనే సిపిఎం కేంద్ర కమిటీలోకి ఎన్నికైన ఏచూరి గారు, తన జీవితాన్ని పేదలు, కూలీలు, కష్టజీవుల హక్కుల కోసం అంకితం చేశారని తెలిపారు. తెలుగుతో పాటు ఇంగ్లీషు, బెంగాలీ, మలయాళం, ఉర్దూ భాషల్లో ప్రావీణ్యం కలిగిన ఆయన, అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా ప్రాధాన్యం సంతరించుకున్నారని చెప్పారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా సేవలందించిన ఏచూరి గారి పదవీ విరమణ సందర్భంగా అధికార-విపక్ష సభ్యులందరూ ఆయనను మళ్ళీ రావాలని కోరారని, కొందరు కన్నీళ్లు పెట్టుకున్నారని వెంకటేష్ గుర్తుచేశారు. దేశంలో మతోన్మాదానికి, దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులకు పార్లమెంట్‌లో గళమెత్తిన నేతగా ఆయన నిలిచారని అన్నారు. రచయితగా పాలకుల తప్పుదారులను ఎండగడుతూ పుస్తకాలు రచించిన ఏచూరి ఢిల్లీలో జరిగే ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇవ్వడంతో పాటు విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, రావణ్, చౌడబోయిన యాదగిరి, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, గ్యార భాస్కర్, గ్యార అశోక్, దండు ఐలయ్య, రామచర్ల సిద్ధులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

### బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషన్ ఖండించండి

**వలిగొండ ఆగస్టు 12( ప్రజా జ్యోతి)**



బీహార్ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బిజెపి అనుసరిస్తున్న విధానాలకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరించడం భారత రాజ్యాంగానికి ప్రమాదమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ మహనీయుడు కల్పించిన ఓటు హక్కును ప్రజలకు లేకుండా బీహార్లో బిజెపి చేయడం దానికి అనుకూలంగా ఎన్నికల కమిషన్ 65.6లక్షల ప్రజల ఓట్లను తొలగించడం దుర్మార్గమైన విషయమని అన్నారు. భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సంస్థలని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోవాలని కుట్రపూరితమైన ఆలోచనలతో అధికారాన్ని అస్తగతం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ రకమైన ఓట్ల తొలగింపు కార్యక్రమానికి పాల్పడుతుందన్నారు. నిష్పక్షపాతంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపికి అనుకూలంగా లొంగిపోయి రాజ్యాంగాన్ని అగాధంలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ప్రజలందరూ దీన్ని ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పట్టణ సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర, పొద్దుటూరు మాజీ సర్పంచ్ దుబ్బలత, ధ్యానబోయిన యాదగిరి, దుమ్ము స్వామి,వడ్డెమాని రవి, మొగిలిపాక యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనంలోనే ప్రసవించిన గర్భిణి తల్లి శిశువు క్షేమం

### నల్లగొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిశువు తల్లి

### 108 సేవల కు ప్రశంసల జల్లు

**నాగార్జున సాగర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**



పురిటి నొప్పులు రావడంతోటి వారి బంధువులు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా వెంటనే వాహనం అక్కడ చేరుకొని వారిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలోనే గర్భిణీకి విపరీతమైన నొప్పులు రావడంతోటి 108 సిబ్బంది ఫోన్లో డాక్టర్ను సంప్రదించి ఆమెకు వైద్యం అందించటం తోటి 108 వాహనంలోనే సుఖంగా ప్రసవించడం జరిగింది.దీంతో 108 సేవలను పలువురు ప్రశంసలు గురు పిస్తున్నారు, మంగళవారం 108 వాహనం ఈఎంటి రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండల కేంద్రంలోని పరివేదుల గ్రామానికి చెందిన శిరీష భర్త మహేష్ దంపతులు శిరీష నిండు గర్భిణీ కావడంతోటి ఆమెకి నొప్పులు వస్తుందని వెంటనే 108 కి ఫోన్ చేయడంతో సకాలంలో 108 వాహనం ఇంటికి వచ్చి ఆమెను తీసుకొని నల్గొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా మార్గమధ్యంలో విపరీతమైన నొప్పులు రావడంతోటి 108 సిబ్బంది ఆమెకు వైద్య సహాయం అందించి సుఖ కర్పూను చేశారు దీంతో తల్లి శిశువు క్షేమంగా ఉన్నారు అనంతరం అదే వాహనంలో శిశువును తల్లిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు 108 సేవలకు ఆలూరు ప్రశంసిస్తున్నారు సేవా దృక్పథంలో 108 ముందుంటుందని పలువురు కొనియాడుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి 1 రోజు జైలు శిక్ష

### తొమ్మిది మందికి (09) జరిమానా

### సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాజ్యోతి):**

మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పది మంది (10) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని 12-08-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ. 2,000/- జరిమానా,అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా తొమ్మిది మందికి (09) కలిపి రూ. 10,500/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.




# జన్మదినం సందర్భంగా పేద పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం

### వేడుకల పేరిట డబ్బు వృధా చేయవద్దు

### పీసీసీ డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ టౌన్, ఆగస్టు 12( ప్రజా జ్యోతి):**





వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు, బీరువా అందజేయడం అభినందనీయమని టీపీసీసీ డెలిగేట్, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాలల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి జన్మదినం సందర్భంగా పేద పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శుభకార్యాల సందర్భంగా వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా రాజేష్ చౌదరిని ఆదర్శంగా తీసుకొని పేద పిల్లలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాజేష్ చౌదరి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ జీవి అకాడమిక్ అడ్వైజర్ రామయ్య ఇన్చార్జి పిఎన్ఆర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షులుగా పుట్టల జానయ్య

**వేములపల్లి ఆగస్టు 12 ప్రజా జ్యోతి :-**

దళిత జర్నలిస్టుల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షులుగ వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్టల జానయ్య ను నియమిస్తున్నట్లు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ జానయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను నాపై నమ్మకంతో ఉంచినందుకు అహర్నిశలు కష్టపడి జిల్లాలోని దళిత జర్నలిస్టుల సమస్యలపై అణువణువు పోరాడుతూ అందరినీ ఏకతాటిపై తీసుకువస్తానని అన్నారు. సెప్టెంబర్ లో జరగబోయే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయుదానికి తన వంతు సహాయంగా కష్టపడతానని అన్నారు. అదేవిధంగా మరొకసారి దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశ పోగు జాన్. ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రీమియర్ ఎక్స్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో పేలుడు: ఒకరు మృతి

**ఆలేరు ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో మంగళవారం ఉదయం జరిగిన పేలుడు ప్రమాదంలో ఆలేరు పట్టణానికి చెందిన మునిగంటి సదానందం చనిపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు పట్టణం మైత్రి కాలానికి చెందిన మునిగంటి సదానందం రోజువారి విధులలో భాగంగా ఉదయం సంఘటన స్థలంలోని ప్రెషర్ పంపు పరీక్షిస్తున్న క్రమంలో పేలిపోవడంతో సదానందం కు తీవ్ర గాయాలు కాగా అక్కడే ఉన్న కంపెనీ కార్మికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా వైద్య చికిత్స పొందుతూ మరణించారు. సదానందం మృతి పట్ల ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ న్యాయం చేస్తానని, కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నష్టపరిహారం, ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. గత కొద్ది రోజులుగా కంపెనీలో జరుగుతున్న వరుస సంఘటనలపై స్పందిస్తూ దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కంపెనీలో ఆధునిక వ్యవస్థ ఏర్పాటు కు ప్రయత్నించటంలో పాటు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అధికారులను కోరారు.



# పురుష సిబ్బందితో సమానంగా మహిళ పోలీస్  మహిళా పోలీసు

## సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## జిల్లాలో పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వహించిన మహిళా పోలీసులు

## నేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళ పోలీస్, పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి

## మహిళా పోలీస్ సిబ్బంది అంటే కేవలం పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కె పరిమితం కాదు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**



ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళ పోలీస్ సిబ్బంది, పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో  ప్రజా సమస్యలు తెలుసుకుంటూ బాధితులకు బరోసా కల్పిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో, షి లేడీస్ నల్గొండ బెలిఫ్స్ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీఅన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అంటే కేవలం పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, రికార్డు వర్క్, సిసిటి ఎన్ ఎస్, టెక్ టీమ్ లాంటి విధులకే పరిమితం కాకుండా పోలీసు సంబంధిత అన్ని విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, కమ్యూనిటీ పోలిసింగ్, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్,పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, డయల్ 100, విలేజ్ పోలీస్ ఆఫీసర్,బందోబస్త్ డ్యూటీ ల లాంటివి అన్ని విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. అలాగే వారిలో ఆత్మవిశ్వాసం పెంచుటకు సెల్ఫ్ డిఫెన్స్ లాంటి శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా మొదటగా ఈ రోజు నుంచి ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్.బి సిఐ రాము, టూ టౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్.ఐలుసూరప్ప నాయుడు, సంతోష్,శ్రీను మహిళా ఎస్సై లు శ్రావణి,విజయ బాయి మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టులో తప్పిన పెను ప్రమాదం

## ఏ క్షణాన ఏమవుతుందో అని భయం గుప్పెట్లోన్యాయవాదులు



**నల్గొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**

నల్లగొండ కోర్టులో ఒకేసారిగా న్యాయవాదులంత భయాందోళనకు గురి అయ్యారు. కురుస్తున్న బారి వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలోని  సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వద్ద స్లాబ్  పేచ్చులు మంగళవారం ఊడి పడ్డాయి. ఆ సమయంలో పెచ్చులు ఊడి పడినప్పుడు ప్రమాదవశాత్తు అక్కడ  ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నామని అద్వకేట్లు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాల కారణాలవల్ల కోర్టు ఆవరణలో ఏ క్షణాన ఏమవుతాుందో అని న్యాయవాదులు భయపడుతున్నారు.

# రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి టి వెంకటేష్

**మునుగోడు, ఆగస్టు, 12,( ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని గ్రామ ప్రజలకు నూతనంగా పట్టాదార్ పాస్ బుక్ వచ్చిన రైతులు జూన్ 5,2025,వరకు పట్టాదారు పాస్ బుక్ వచ్చిన మరియు ఇంతవరకు చేయించుకొని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోగలరు అని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రెస్ మీట్



పరంగా తెలియజేయడం జరిగింది కావలసిన పత్రాలు ఒకటి రైతు బీమా నామినేషన్ ఫారం రెండు భూమి పట్ల జిరాక్స్ లేదా ఎమ్మార్వో గారి తోటి డిజిటల్ సంతకం అయినా  డి ఎల్ ఎస్ పేపర్ మూడు ఆధార్ కార్డు జిరాక్స్ 4 నామినే ఆధార్ కార్డు జిరాక్స్ చేసుకొని ఇవ్వడానికి చివరి తేదీ 13,ఆగస్టు, 2025, వ్యవసాయ విస్తరణ అధికారి క్రిటికల్ క్లస్టర్ టి వెంకటేష్ సంప్రదించగలరు,8977765582

# విద్యార్థుల బోధనాభ్యసనకు నూతన బోధన పద్ధతులు

**నాంపల్లి, ఆగస్టు,12(ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం విద్యాశాఖ ఆదేశానుసారం బోధనాభ్యాసన సామాగ్రి పద్ధతులను మండల విద్యాధికారి మల్లికార్జునరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు విచ్చేసి ఆసక్తిగా బోధనాభ్యాసన సామాగ్రి మేళంను సందర్శించి,నూతన విషయాలు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బోధన ప్రక్రియను సులభతరం చేయడానికి మరియు విద్యార్థులు ఆ విషయంపై నిమగ్నమై ఆసక్తిని కలిగించడానికి చేసే పద్ధతులు బోధనా పద్ధతులు అన్నారు.  కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రఘువర్ధన్ రావు, బాలాజీ, సత్యనారాయణ, వెంకన్న, శ్రీధర్ రెడ్డి, రాందాస్, సిఆర్పి కేశవులు,ఉపాధ్యాయిని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డ్ పంపిణి

పాలక వీడు, ఆగష్టు 12(ప్రజా జ్యోతి):

పాలకీడు మండల కేంద్రంలో ఎంపీ,పీఎస్ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచి బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి, స్కూల్ పిల్లలకు ఐడి కార్డ్, టై బెల్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి  మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ పిల్లలకు, హై స్కూల్ పిల్లలకు కార్పొరేట్ స్కూల్ కు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో కూడా విద్య బోధిస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అని, చదువు విషయంలో పిల్లలకి ఎప్పుడు నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులకు ఏ విధమైనటువంటి సహకారమైన చేయటానికైనా నేను ముందుంటాను అని హామీ ఇచ్చారు. ముందు ముందు రోజులలో స్కూల్లో పిల్లలు ఎక్కువ మంది  వచ్చే విధంగా చూడాలని ఎంఈఓ కి తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలోఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, అటెండర్స్  తదితరులు పాల్గొన్నారు.



# ఎగ్గిడి సంపత్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం చేయూత

## లక్ష రూపాయల సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు

## సంపత్ కు ఆర్థిక సాయం అందజేస్తున్న మల్లేష్, ఐలయ్య

**అలేరు, ఆగష్టు 12(ప్రజా జ్యోతి)**

: ఆలేరు పట్టణానికి చెందిన గొర్ల కాపరి ఎగ్గిడి సంపత్ కు చెందిన 88 గొర్రెలను కుక్కలు కొరికి చంపిన సంఘటన పట్ల తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం సంతాపం వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణంలో కురుమ సంఘం సభ్యుల సమక్షంలో సంపత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన ఓదార్చి రాష్ట్ర కురుమ సంఘం తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని బీర్ల ఐలయ్య సమక్షంలో సంపత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సంపత్ కుటుంబానికి జరిగిన ప్రభుత్వ అధికారులకు చరవాణి ద్వారా తెలియజేసి ప్రభుత్వం నుండి అతనికి ఆర్థికంగా సహాయం అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ క్యామ మల్లేష్ వ్యక్తిగతంగా రూ. పదివేల రూపాయలు అందజేశారు.



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే...

**– నేడు పార్టీలకు అతీతంగా మంజూరు**

**– నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

**హాలియా,ఆగస్టు12(ప్రజా జ్యోతి) :**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహా గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు అందజేశారు.ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు రాలేదని ఎవరు అధైర్య పడొద్దు అన్నారు.రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందన్నారు.అనుముల మండలంలో 2372 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సన్న బియ్యం పంపిణీతో గ్రామాల్లోని నిరుపేదలకు లబ్ది చేకూరుతుందన్నారు.సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకం అన్నారు.రాష్ట్రంలో సన్న బియ్యం అమలవుతున్న తీరును వివిధ రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయన్నారు.గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు రాజకీయాల కోసం వాడుకున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులకు అందిస్తుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి పేదవాడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు వ్యవసాయానికి రైతులకు నాణ్యమైన విద్యుత్ రైతు భరోసా ఒకే విడతలో రైతులకు రూ.2 లక్షల,రుణమాఫీ చేసి నిరూపించిందని చెప్పారు.మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు,పెట్రోల్ బంకులు,ఇందిరా మహిళ క్యాంటీన్లు మంజూరు చేస్తోందని అన్నారు.రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె లేకుండా చేసి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.ప్రతి పక్ష పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ప్రజల మధ్య చిచ్చుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నాయని విమర్శించారు.నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోని ఆ పార్టీలకు సరైన బుద్ధి చెప్పి అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమానం





ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం లబ్దిదారులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి,కాకునూరి నారాయణ గౌడ్,చింతల చంద్రారెడ్డి,రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కుంటి గొర్ల శ్రీనివాస్,దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,యువజన కాంగ్రెస్ నాయకుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,మండల ఇన్చార్జ్ బొల్లారం బిక్షపతి,తహసిల్దార్ శాంతి లాల్, ఆర్ ఐ నవీన్ కుమార్,మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తీన్మార్ మల్లన్న షూల పంపిణీ

**విద్యార్థులకు షూస్ అందజేస్తున్న సుధా గాని హరి శంకర్ గౌడ్**

**జిల్లా విద్యాధికారి సత్యనారాయణకు సన్మానం**





**అలేరు, ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**

:ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వంత నిధులతో, తీన్మార్ మల్లన్న టీం సొసైటీ ఆధ్వర్యంలో షూల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్ నిర్వహించారు. ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 2167 మంది విద్యార్థులకు మల్లన్న టీం సభ్యులు షూలు అందజేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూతురు చింతపండు సత్వాల్ పటేల్ ఏడవ జన్మదినం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ, తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ.సి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ల చేతుల మీదుగా విద్యార్థులకు స్వయంగా షూలను అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కొత్త షూలు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి, బిసి పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్త శ్రీ బందారపు నర్సయ్య గౌడ్, నాయకులు నాగరాజ్, కోట్ల వసుదేవ్, బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి చెరువు 80% పూర్తిగా నిండలేదు 45% నిండినది ఇది వాస్తవం కాదు

**మాజీ( ఎంపిటిసి ) దుబ్బాక శ్రీధర్ యాదవ్**

నార్కట్ పల్లి, ఆగస్టు 12( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి కావస్తున్న అధికారులు మాత్రం అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని (మాజీ ఎంపీటీసీ ) దుబ్బాక శ్రీధర్ యాదవ్ ప్రభుత్వం పై మండిపడ్డారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు 80% అయిందన్న కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మా బి ఆర్ ఎస్ నాయకులతో మరియు,పత్రికా విలేకరుల సమక్షంలో పరిశీలించగా 45 శాతం పూర్తి అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి అబద్ధాలు ఆడటం సరికాదని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకన్న, సముద్రాల సైదులు గౌడ్, చంటి, ఎండి షాన్ వాజ్ బాబా, పాటి వెంకటరెడ్డి, మట్టి పెల్లి నాగరాజు, పాల్గొన్నారు.



## భారతదేశం నుండి బహుళ జాతి కంపెనీలు వైదొలగాలి

**సూర్యాపేట టౌన్,ఆగస్టు 12(ప్రజాజ్యోతి):**

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం గాంధీజీ నాయకత్వంలో చేసి 83 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఆ పోరాటస్ఫూర్తితో నేడు ట్రంప్,మోదీ ల విధానాలను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు- పివైఎల్ ఆధ్వర్యంలో వారిద్దరి దిష్టిబొమ్మలను సూర్యాపేట కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర దగ్గం చేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య పాల్గొని మాట్లాడుతూ,బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాళ్ళు 200 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి ఈ దేశ సంపదను,వనరులను దోచుకెళ్ళి ఈ దేశ ప్రజలను అన్ని రకాలుగా పీడించి,దోపిడీ చేశారని దీనితో ప్రజలు విసికిపోయి ఈ దేశాన్ని బ్రిటిష్ వాళ్ళు ప్రత్యక్షంగా వదిలి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం కొనసాగిందని ఆ పోరాట స్ఫూర్తితో నేడు విదేశీ బహుళ జాతి కంపెనీలు ఈ దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలని డిమాండ్ తో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు.భారతదేశంలో విదేశీ బహుళ జాతి కంపెనీలైనా అమెజాన్,వాల్ మార్ట్,ఓలా,ఉబర్,సింగ్వి,మోనో లాంటి సంస్థలు ఆహారం నుండి అన్ని రకాల వస్తువుల వరకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయని దీనికి ఈ దేశ కార్పొరేట్ సంస్థలు దళారీలుగా వ్యవహరిస్తూ న్నారని



అన్నారు.వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి ఆ కంపెనీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని దీనికి మోడీ తొత్తుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నాడని విమర్శించారు. ధిక సుంకాలు విధించడంతో దేశ ఎగుమ తులు తగ్గిపోయి,ఉత్పత్తులు తగ్గిపోయి,ఈ దేశంలో పరిస్థితులు దిగజారి,నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు కొనసాగిస్తున్నారని అన్నారు ఎగుమతి ఆగిపోతుందని తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలనే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, పి.డి.ఎస్.యు- పివైఎల్ నాయకులు దూదిపాల ప్రవీణ్,మహేష్,నవీన్, వినయ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు అమానుషం

–నిరుద్యోగ అభ్యర్థి ఇందిరాల నరేష్

హుజూర్ నగర్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి): నిరుద్యోగ అరెస్టులు ఆమానుష్యమని నిరుద్యోగ అభ్యర్థి ఇందిరాల నరేష్ అన్నారు.మంగళవారం జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలనీ చలో గాంధీ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నిరుద్యోగులను హుజూర్ నగర్ పట్టణ



పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థి ఇందిరాల నరేష్ మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేపడుతామని, యూత్ డిక్లరేషన్ ను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన రేవంత్ సర్కార్ నిరుద్యోగులను నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వినోద్, జాన్సన్ లు ఉన్నారు.

# నీరుసముద్రంపాలవుతున్నా సోయిలేని జిల్లా మంత్రులు

### ఏ ఎంఆర్ పి కింద చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు

### హెలికాప్టర్ల సోకు, ఆర్భాటాలు తప్ప రైతుల మీద ప్రేమ ఏ మాత్రం లేదు

### కోమటిరెడ్డి కి మంత్రి వర్గంలో కొనసాగే అర్హత ఏమాత్రం లేదు

### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**నల్గొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ద్వారా వందలాది టీఎంసీల నీరు సముద్రం పాలవుతున్నా జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు సోయిలేకుండా తిరుగుతున్నారని మాజీమంత్రి, సూర్యాపేట ఏమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ఎంఆర్ పి కింద చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని గుర్తు చే శారు. మంగళవారం ఆయన నల్ల గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ కు నీళ్లు వదిలేంత ఆసక్తి జిల్లాలో రైతులకు నీళ్లు ఇద్దామన్న కనీస ఆలోచన మంత్రులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పనికిరాని మాటలతో చెత్తగాళ్ళు చెత్తమాటలు మాట్లాడుతారు తప్ప రైతుల బాగోవులు చూడలేని దద్దమ్మల%శీ%టూ ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము అధికారంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇచ్చి ఆదుకున్నా మని చెప్పారు. చెరువులు నిండు కుండల్లాగా తల పింపచేయడం ద్వారా ప్రతిఎకరాకు నీళ్లు ఇచ్చామని, ఏఎంఆర్ పి లిఫ్ట్ కింద ఉన్న %ూ25, ూ26,ూ29 ూ%31.39,40 డిస్ట్రిబ్యూటరి ల కిం ద 70 వెల ఎక రాలకు నీళ్లు అందిం చిన ఘనత మాకు మాత్రమే చెల్లు తుందని స్పష్టం చేశారు. వరుసగా 8 ఏళు ్ళ నీళ్లు ఇచ్చామని, కోమటి రెడ్డి మంత్రి అయిన తర్వాత మళ్ళీ పొలాలు ఎండిపోతున్నాయని ఆరో పించారు. హెలికాప్టర్ల సోకు, ఆర్భాటాలు తప్ప రైతుల మీద ప్రేమ ఏ మాత్రం లేదని విమర్శించారు.

ఒక వైపు బనకచర్లతో గోదావరి నీటిని ఆంధ్రకు కట్టబెట్టాలాని చూస్తున్నారని, నీళు ్ల ఇవ్వమని ధర్నాచే స్తున్న రైతులపై కేస్ లు పెట్టించారని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దందాలు, కమిషన్లు కాంట్రాక్టులు తప్ప వీళ్లకు వేరే సోయి ఉండదు ఉండబోదని ఎద్దేవా చేశారు.కనీసం ఉదయ సముద్రం నింపలేదని, ఈ ప్రభుత్వంలో జిల్లా నుంచి మంత్రు లుగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఇద్దరూ ఇద్దరేనని, వారిద్దరూ అసమర్థులేనని,నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కృష్ణనది జలకళ సంతరించుకున్నా కూడా జిల్లాలో చెరువులు ఎం డిపోయి కనిపిస్తున్నాయని, గత సంవత్సరం కూడా ఇదే విధంగా పంటలు ఎండబెట్టారని, వెంటనే పూర్తిస్థాయిలో నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు జగదీష్ రెడ్డి, భూపాల్ రెడ్డిలు ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించారు.ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటి నిల్వన పరిశీలించారు. అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని మీడియాకు చూపుతూ మంత్రులపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

నల్గొండ సాగునీటి వైఫల్యానికి కోమటి రెడ్డి వైఖరి మాత్రమే కారణ మని ధ్వజమెత్తారు. ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మా హయాంలో అన్యాయం జరిగిందని నిరూపిస్తే ఉదయ సముద్రం చెరువులో దూకుతానని, లేదంటే మంత్రి కోమటిరెడ్డి చెరువులో దూకాలని సవాల్ విసిరారు. నల్లగొండ ఐకాన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నల్గొండ పట్టణంలో ని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ ను మంత్రి సొంత క్యాంపు ఆఫీస్ గా మార్చడం దురదృష్టకరమన్నారు. ఎంతో ప్రాచుర్యం కలిగిన నల్లగొండ గెస్ట్ హౌస్ ను యధావిధిగా ఉంచాలని, విఐపిలు వచ్చినప్పుడు గెస్ట్ హౌస్ ను ఉపయోగించుకుంటారని, అంతే కాని మంత్రి క్యాంపు ఆఫీస్ కోసం వాడుకోవద్దని, నల్గొండ ఐకాన్ భవనంగా మేము కట్టినమని, రూ. 6.25 కోట్ల నిధులు మంజూరు చేసింది కూడా తాజా మాజీ ప్రభుత్వ మేనని గుర్తు చేశారు.

మంత్రివర్గంలో కోమటిరెడ్డి కి అర్హత లేదు. కేసీఆర్ క్షుద్రపూజల%శీ%టూ కోమటిరెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని, కోమటిరెడ్డి కి మంత్రి వర్గంలో కొనసాగే అర్హత ఎంత మాత్రం లేదని దుయ్యబట్టారు. మంత్రినన్న కనీస సోయి లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు నోటికొ చ్చినట్టు మాట్లాడుతున్న కోమటి రెడ్డి వెంకటరెడ్డికి ఏ మాత్రం నైతికత ఉన్న కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

క్షుద్ర పూజలను నమ్మినా, ఆచరించినా, ప్రచారం చేసినా చట్టరీ త్యా నేరం..ఒక మంత్రి స్థాయిలో ఉండి క్షుద్ర పూజలు చేశారు అనడం ముమ్మాటికీ నేరమే అవుతుందని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షుద్ర పూజలు చేశారన్న మాటల్ని ఉపసం హరించుకోవాలని, ఇటువంటి పుకార్లు చెడుపోకడలు తీసుకొచ్చే సంప్రదాయం గతంలో ఉండేవని, క్షుద్ర పూజలు చేసి ఎస్ఎల్బీసీ సొరంగం కూల్చారని మంత్రి హోదాలో ఉండి చెప్పడం సిగ్గుచేట న్నారు. కోమటి రెడ్డి వెంకటరెడ్డి మంత్రివర్గంలో ఉండే అర్హత లేదని,వెంటనే మంత్రి కోమటిరెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీ సుకొని మంత్రివర్గం నుంచి తొలగించి జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ క టికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ చిరా పంకజ్ యా దవ్, మాజీ ఆర్వో మాలే శరణ్య రె డ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజ న్ వలి, నల్గొండ మున్సిపల్ మాజీ ఫ్లో ర్ లీడర్ అభిమన్యు శ్రీని వాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దే వేందర్, కనగల్ తిప్పర్తి నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకటరెడ్డి, సింగిల్ వి%శీ%డో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి ధోటి శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి, మాజీ ఎంపీపీ నారబోయినబిక్షం, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కంచనపల్లి రవీందర్ రావు, సింగం రామ్మోహన్, రావుల శ్రీనివాస్ రెడ్డి, గాదెరాంరెడ్డి, జమాల్ ఖాద్రి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పిన్న పురెడ్డి మధుసూదన్ రెడ్డి, మె రుగు గోపి,వనపర్తి జ్యోతి, ప్రసన్న రాజ్, కందుల లక్ష్మయ్య బడుపుల శం కర్, వనపర్తి నాగేశ్వరరావు, మై నార్టీ విభాగమ అధ్యక్షులు అన్వర్ పాషా, ఊట్కూరు సందీప్ రెడ్డి, ఎ ర్రమాద వెంకటరెడ్డి, గుండెబో యిన జంగయ్య, జైపాల్ రెడ్డి దొడ్డి రమేష్ తగుళ్ళ శీను లతోపాటు పలువురు మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా దుస్తులు ఐడి కార్డ్స్, షూస్, బెల్ట్ లు బహుకరించిన రమణారెడ్డి



**వలిగొండ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బొడ్డు రమణారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ సెంటర్ పాఠశాల, ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాలల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్, షూస్, ఐడెంటి కార్డు, మరియు బెల్ట్ లు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. వెంకటరమణారెడ్డి గ్రామ ప్రభుత్వ పాఠశాలల మీద ప్రేమతో దాదాపు 3,00,000 రూపాయలు విలువగల మెటీరియల్ ఇప్పించడం జరిగింది. అదేవిధంగా సెంటర్ ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలకు కూడా విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్ షూస్, నోట్ బుక్స్, బెంచీలు, పెయింటింగ్ వేయించి గొప్ప దాతృత్వం చాటుకున్న వెంకటరమణారెడ్డికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ యువత, తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొడ్డు రమణారెడ్డి మాట్లాడుతూ సొంత ఊరుపై ఉన్న మమకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా ఉందని, ముందు ముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందంజలో ఉంటానని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలను కాపాడే క్రమంలో గ్రామంలోని పెద్దలు, యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, మాజీ పాల సంఘం చైర్మన్ బూడిద పాపయ్య, చెవ్వ వెంకటేశం, కలుకూరి శంకరయ్య, మాజీ వార్డ్ మెంబర్లు, పెద్దలు, యువత, పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**అలేరు, ఆగష్టు 12(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులకు ప్రారంభోత్సవం చేశారు . స్థానికుల సౌకర్యార్థం చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామంలో రహదారి, మురుగునీటి సమస్యలు అధికంగా తగ్గనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన జిల్లా జడ్జి యం.నాగరాజు



**నల్గొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)**

నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ప్రధాన జిల్లా జడ్జి యం.నాగరాజు అన్నారు. మంగళవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు, న్యాయవాద గుమస్థాలకు జిల్లా కోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం బిజీగా ఉండే న్యాయవాదులకు క్రీడలు మానసిక ఉళ్ళాసాన్ని కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్ట్ న్యాయమూర్తి డి దుర్గాప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కార్యదర్శి మంద నగేష్, క్రీడాలా కార్యదర్శి జి యస్ యన్ ప్రసాద్, ఇంచార్జిలు గుండ్ల అంజి రెడ్డి, జనిగల రాములు, న్యాయవాదులు,న్యాయశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## మేడి శివాజీ పుట్టినరోజు అన్నదానం



**నార్కట్ పల్లి , ఆగస్టు 12( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని మంద్ర వాస్తవ్యులు మేడి శివాజీ పుట్టినరోజున నిరుపేదలకు నిస్సహాయులకు, నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసే వారికీ 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ లో 348 రోజున అన్నదానం చేయడం జరిగింది. నా పుట్టినరోజు న ఇంతమంది నిజమైన అబగ్యులకు ఆకలి తీర్చినందుకు నాకు ఎంతో సంతోషం గా ఉంది అని మేడి శివాజీ తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో నా స్నేహితులు మేడి బన్నీ,డి జె తరుణ్, గుండె వంశీ, మేడి నిఖిల్, గుండె శివాజీ మేడి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నీసన్మానించిన - బీమ్వాక సైదులు

**నార్కట్ పల్లి, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి ):**

నూతనంగా మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కత్తుల కృష్ణమూర్తి మాదిగని హైదరాబాద్లోని ఎల్బీనగర్ తన కార్యాలయంలో ఆయనను సామాజిక ఉద్యమకారుడు, అక్షరా వెలుగు సామాజిక సేవ సంస్థ వ్యవస్థాపకుడు బీమ్వాక సైదులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాలతో సన్మానించారు



# ఇద్దరు మంత్రులు ఉంటే తప్పేంటి

### మాట ఇచ్చినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం అని

### మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు గ్రామ ప్రజలకు అన్యాయం జరుగుతే సహించేది లేదు

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

### నూతన గ్రామ పంచాయతీ ద్వారా తక్షణమే సమస్యలు పరిష్కారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మునుగోడు, ఆగస్ట్, 12, (ప్రజా జ్యోతి)**

పార్లమెంట్ ఎన్నికల సమయంలో మాట ఇచ్చినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నాం అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని సూటిగా ప్రశ్నించారు మునుగోడు మండల లోని ఎలగలగూడెం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనం కీలకం అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సదుపాయాలను కల్పించమన్నారు.ప్రజా ప్రభుత్వం గ్రామ స్థాయిలో పరిపాలన బలోపేతానికి కట్టుబడి ఉందని తెలిపారు.మునుగోడు ప్రజలకు




అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టేనని స్పష్టం చేశారు.నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరారు. మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దనీ ప్రభుత్వానికి సూచించారు. ఆలస్యమైనా నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉందన్నారు. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదన్నారు.అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవనం ద్వారా గ్రామస్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు వీలవుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకన్న,గ్రామం తాజా మాజీ సర్పంచ్ సురిగి చలపతి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,నాయకులు అనంత లింగస్వామి, మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు జాల వెంకటేశ్వర్లు, జక్కలి శ్రీను యాదవ్, ఈదులకంటి కైలాస్,మాదగోని రుషికేశ్ గౌడ్,తీర్పారి వెంకటేశ్వర్లు, అనంత లింగస్వామి, ఎండి అన్వర్,బండారు శంకర్, నకిరికంటి యాదయ్య, తీర్పారి ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండాలి పథకాల పై అవగాహన సదస్సు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధిలోని ఎల్లాపురం గ్రామపంచాయతీ ఆవరణలో జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు అవగాహన దిర్శించర్ల ఎస్ బి ఐ మేనేజర్ రమేష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని, అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని,ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా మంచిగా ఉండొచ్చని అన్నారు. అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు కట్టినట్లయితే ఆయా డబ్బు తన పై చదువులకు, వివాహ ఖర్చులకు సైతం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కొప్పు రవిచంద్ర , కౌన్సిలర్స్ చిలుముల అశోక్, పల్లి శ్రావణ్ కుమార్, సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్స్ లక్ష్మయ్య, పెరుమాళ్ళసతీష్,చింతల చెరువు సతీష్, గ్రామ మహిళలు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులు ఉద్యోగ జ్వాలను ఆపలేవు

**నార్కట్ పల్లి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి )**

ముందస్తుగా మంగళవారం చలో గాంధీభవన్లో నిరుద్యోగుల పిలుపుమేరకు బయలుదేరుతున్న బిజెపి మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ను నార్కట్పల్లి పోలీస్ లు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో పుల్లెంల వెంకట్ గౌడ్, పుల్లెంల ముత్తయ్య గౌడ్, మంటిపల్లి శీను, బెక్కంటి గణేష్, గణేష్, మంటి పెల్లి నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.



# ఉత్తమ ట్రైనర్ గా ఎంపికైన గూడూరు అంజిరెడ్డి





నార్కట్ పల్లి, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి):

తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో (ఈగల్ ఫోర్స్) సంస్థ ద్వారా ఉత్తమ ట్రైనర్ గా గూడూరు అంజిరెడ్డి ఎంపికయ్యారు. మంగళ వారం హైదరాబాద్ ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన ఆంటీ నార్కోటిక్స్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డ్రగ్స్ పై అవగాహన కల్పించడం లో ఉత్తమ సేవలు అందించిన వీరికీ . టి జీ ఏ ఎన్ బి డైరెక్టర్ జనరల్ సందీప్ సండిల్యా, ఎస్ పి సీతారాములు గార్ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, శ్రీధర్ వీరమళ్ళ డి ఎస్ పి లు కృష్ణ మూర్తి, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి సంప్రోక్షణ శాంతి హెూమం

కోదాడ రూరల్ ,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం లో ముత్యాలమ్మ తల్లి సంప్రోక్షణ శాంతి హెూమం గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లబండగూడెం గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద గ్రామ పురోహితులు రామయ్య బృందం ఆధ్వర్యంలో శాంతి హెూమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శాంతిహెూమాన్ని తిలకించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని ఎలాంటి విఘ్నాలు జరగకుండా చూడాలి అని శాంతి హెూమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పున్నం





కోటేశ్వరరావు,నలపాటి నరసింహారావు, శరబేశ్వరరావు, ముంద్రా రంగారావు, ఏదులాపురం శ్రీనివాసరావు, ఆదినారాయణ, రమాసుందర్రావు, గోపి, నలపాటి శ్రీనివాసరావు, రంగా బాబు, బెంజిమెన్, నర్రా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, శివరామకృష్ణ, ముత్తయ్య, కలకొండ నాగేశ్వరరావు, కంచుగంటి బాబు, నేలవెల్లి నారాయణ, సిహెచ్ సుధాకర్, ముంద్ర సీతయ్య, ఈదర వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో చట్టం తీసుకరావాలి

## - సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి

హుజూర్ నగర్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విధంగా పార్లమెంట్లో కూడా చట్టం చేసే వరకు పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్లమెంటులో చట్టం చేయాలను కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన అనంతరం 56 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపితే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టం చేయకుండా వక్ర భాష్యాలు చెబుతుందని, బిజెపి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, బీసీ బిల్లును అడ్డుకొని బీసీలకు తీవ్రద్రోహం చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లు దేశమంతా అమలు చేయాల్సింది పోయి, రిజర్వేషన్లు అమలుకు ముందుకు వచ్చిన తెలంగాణ ప్రభుత్వం బిల్లును అడ్డుకోవడం సరైన కాదన్నారు. తెలంగాణ



ప్రభుత్వం ఒంటరిగా పోరాటం కాకుండా అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్లి ఐక్యంగా పోరాడాలని కోరారు. రాష్ట్రం నుండి ఎన్నికైన బీజేపీ ఎంపీలలో బీసీ ఎంపీ కేంద్ర మంత్రి గా ఉన్నారని ఆయన సైతం బీసీ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనంతరం తహసిల్దార్ నాగార్జున రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వాసనబోయిన హుస్సేన్, పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్మయోన, చిన్నం వీరమల్లు, ఎలకా సోమయ్య గౌడ్, రేపాకుల మురళి, నర్సింగ్ లింగమ్మ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మీసాల వీరబాబు, ఇందిరాల నరేష్,పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పులిచింతల లక్ష్మమ్మ, పాశం వీరబాబు, పంగా వెంకటి, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, దుగ్గి వేణు, ముసిని శంబయ, శీలం సావిత్రి, కిషోర్, వెంకటేష్ నాయక్, షేక్ కాసిం, కొప్పుల నాగమ్మ, పిట్టల నాగేశ్వరరావు, వట్టికూటి శ్రీను, అత్తిని అక్కమ్మ, తిరుపతమ్మ, దాసరి సుభద్ర, వెంకన్న, కృష్ణా, సైదా, గెల్లి రోశయ్య, భూపతి సైదులు, నెల్లుట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికే.. సీఎం పదవి ఇచ్చినప్పుడు...! ఇద్దరు అన్నదమ్ములకు మంత్రి పదవి ఇస్తే తప్పేంటి..!

బీసీ రిజర్వేషన్ల చుట్టూ రాష్ట్ర ప్రభుత్వం చెక్కర్లు..

పార్టీలోకి రమ్మన్నప్పుడు, ఎంపీ ఎన్నికలప్పుడు ఇద్దరు అన్నదమ్ములున్నట్లు తెలియదా..!

మంత్రి పదవి ఇవ్వకుంటే మునుగోడు ప్రజలను అవమానించినట్టే

నిత్య డిమాండ్ గా మారిన రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి

ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కాంగ్రెస్ పరిస్థితి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎదురు ప్రశ్నలు..?

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) :

రేవంత్ రెడ్డి కే.. ముఖ్యమంత్రి పదవి ఇచ్చినప్పుడు మాకు ఇద్దరు అన్నదమ్ములకు మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి అంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోమారు తన మంత్రి పదవి పై హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం నిత్యం హైదరాబాద్ నుంచి ఢిల్లీ చుట్టూ చెక్కర్లు కొడుతుండగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం నిత్యం తన డిమాండ్ ను వ్యక్తం చేస్తూ రాష్ట్ర రాజకీయాలలో అలజడి సృష్టిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వరనే విధంగా రాజగోపాల్ రెడ్డి అవకాశమొచ్చినప్పుడల్లా ప్రశ్నిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు నిద్రలేకుండా చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓవైపు స్థానిక ఎన్నికలను సెప్టెంబర్ లోపు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించగా బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధించడం కోసం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ధర్నా చేశారు. అయినా బీసీ బిల్లు కొలిక్కి రాకపోవడంతో ఎన్నికలు ఎలా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం మల్ల గుల్లాలు పడుతున్నారు. ఈ సమయంలో గత 15 రోజులుగా మంత్రి పదవి ఎందుకు ఇవ్వరు అంటూ కాంగ్రెస్ పార్టీ పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పలుమార్లు హాట్ కామెంట్లు చేస్తూ వస్తున్న రాజగోపాల్ రెడ్డి తాజాగా మంగళవారం మునుగోడు లో జరిగిన కార్యక్రమంలో మరో మారు మంత్రి పదవిపై కాంగ్రెస్ నేతలను నిలదీశారు. తనను కాంగ్రెసులోకి రమ్మన్నప్పుడు ఎంపీ ఎన్నికల గెలుపు కోసం అడిగినప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములము ఉన్నట్లుగా కాంగ్రెస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. మహబూబ్నగర్ జిల్లా నుంచి రేవంత్ రెడ్డికే ముఖ్యమంత్రి పదవి ఇచ్చినప్పుడు తమ ఇద్దరు అన్నదమ్ములకు మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నలు లేవనెత్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 9 మంది ఎమ్మెల్యేలు ఉంటే ముగ్గురు మంత్రులు ఉన్నప్పుడు, 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఎందుకు ఉండకూడదు అని ఎదురు ప్రశ్నించారు. మునుగోడు ప్రజలను అవమానించడానికి సమీకరణాలు కుదరడం లేదంటూ ఇద్దరు అన్నదమ్ములకు మంత్రి పదవులు ఇవ్వడం కుదరదు అంటూ కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు సరి అయినవి కాదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే సాకులు ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా మారిందని విమర్శించారు.

### సంచలనంగా మారిన మునుగోడు మంత్రి పదవి రాజకీయం

మునుగోడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికైన నాటి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలలో మునుగోడు పేరుని ఏదో విధంగా తెరపైకి తెస్తూనే ఉన్నారు. తనకు మంత్రి పదవి రాకుంటే మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అవమానం జరిగినట్లేనని స్పష్టం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మరో సంవత్సరం పైగా ఎమ్మెల్యే పదవి ఉండగానే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలు తీసుకువచ్చారు. ఉప ఎన్నికల్లో బిజెపిలో చేరి ఎమ్మెల్యేగా మళ్లీ పోటీ చేసిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు పేరు ప్రఖ్యాతలను దేశవ్యాప్తంగా తెలిసేటట్టు చేశారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయినా మళ్లీ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ లో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్లో చేరినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మంత్రి పదవి హామీ ఇచ్చిందంటూ ప్రచారం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. తన సోదరుడు వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదని ప్రచారం జరిగింది. ఇటీవల కాలంలో ముగ్గురిని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకున్నా రు. కానీ రాజగోపాల్ రెడ్డికి అవకాశం రాలేదు. దీనితో గత 20 నెలలుగా స్తబ్దుగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్ళీ తనకు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మంత్రి పదవి హామీపై పలుమార్లుగా డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇటీవల ఈ డిమాండ్ తో అవసరమైతే ఉప ఎన్నికలు కూడా తెస్తానంటూ హెచ్చరికలు చేస్తూ వచ్చారు. ఒక దశలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర దోపిడీదారులు ఉన్నట్లు ఆరోపణలు చేశారు. ఇటీవల నిత్యం మంత్రి పదవి పై తన డిమాండ్ ను పునరుద్ఘాటిస్తూ మునుగోడు నియోజకవర్గ పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించేటట్లుగా చేస్తున్నారు. రాష్ట్రంలో మరో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఆ మూడింటిలో నైనా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తారా లేదా అన్నది రాష్ట్ర రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది. అప్పటివరకు రాజగోపాల్ రెడ్డి తన మంత్రి పదవి డిమాండ్ సజీవంగానే ఉంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# వికలాంగులు, వృద్ధులు, కిశోర బాలికలకు సంఘాలు ఏర్పాటు

### ఈనెల 13, 14 తేదీల్లో మండల గ్రామాలలో అవగాహన సదస్సులు

### నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి

**నల్లగొండ ఆగస్టు 12, (ప్రజాజ్యోతి ప్రతినిధి) :**

జిల్లాలోని వృద్ధ మహిళలు, వికలాంగులు, కిశోర బాలికలను సైతం సంఘాలుగా ఏర్పాటు చేయాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వై శేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. నల్లగొండలో మంగళవారం జిల్లా గ్రామీణ




అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతన సంఘాల ఏర్పాటు, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే కార్యక్రమాలపై డిపిఎం, ఏపీఎం, సిసి ల తో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. అందుకుగాను ప్రతి ఒక్క మహిళా, 13 ఏళ్ల వయసు నిండిన కిశోర బాలికలు, 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలు, సదరం సర్టిఫికెట్ లో ఉన్న వికలాంగులను సంఘాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే బ్యాంకు రుణాలు, సిఐఎఫ్ లోను లింకేజీ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వృద్ధులు వికలాంగులు సంఘాలుగా ఏర్పడితే వారికి ఉండే శారీరక సమస్యలు ఇబ్బందులు చర్చించి పరిష్కరించే అవకాశాలు ఉంటాయన్నారు. కిశోర బాలికలు సంఘాలలో చేరితే వారి మానసిక సైర్యం పెరుగుతుందని, వారికి వచ్చే సమస్యలను పరిష్కరించవచ్చునని, చట్టాలపై అవగాహన కల్పించవచ్చని, మోసపోయినప్పుడు ఎదుర్కొనే ధైర్యసహసాల వంటి సమస్యలు తెలుసుకుంటారని తెలిపారు. వీటిపై ప్రజలలో అవగాహన కల్పించడానికి ఈ నెల 13న మండల స్థాయిలో, 14న గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రవణ్ కుమార్, డీపీఎం రామలింగయ్య, అన్ని మండలాల ఏపిఎంలు, సిసీలు, ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా యాత్రలో దేశ ఔన్నత్యాన్ని చాటాలి

**- బిజెపి నాయకులు పాశం భాస్కర్**

**భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 12 (ప్రజాజ్యోతి)**

హర్ ఘర్ తిరంగా యాత్రలో దేశ ఔన్నత్యాన్ని చాటాలని బిజెపి నాయకులు పాశం భాస్కర్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి భారతీయుడు స్వాతంత్ర దినోత్సవంన ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి జిల్లా కౌన్సిలర్ నెంబర్ పల్లె కాడి బసవయ్య గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి చేనేత సెల్ గంజి బసవలింగం ఉపాధ్యక్షులు సూర్పి శ్రీనివాస్ గౌడ్ బోదాస్ మల్లేష్ ప్రధాన కార్యదర్శులు ముద్దం హరీష్ ,గంగాదేవి విజయ్, బీజేవైఎం టౌన్ బడుగు శ్రీకాంత్, రూరల్ చంద్రవాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బి యు ఎం ఎస్ మెడికల్ సీట్లను వెంటనే భర్తీ చేయాలి

### 84 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్

### మెడికల్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ ఏ ఖాన్

**నల్లగొండ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ మెడికల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ బి యు ఎం ఎస్ మెడికల్ కోర్సు సీట్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు పీ సుధాకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ ఏ ఖాన్ మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్య వైద్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ



మంజూరు చేసిన నూట ముప్పై ఏడు పోస్టులలో ఖాళీగా ఉన్న 84 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ గవర్నమెంట్ నిజామియా టీబి కాలేజీ హైదరాబాద్ లోని ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే బి యు ఎం ఎస్ సీట్లను 150 వరకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ మరియు మొహమ్మద్ షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

# వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రంగాలు అప్రమత్తంగా ఉండలి

### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

**నల్గొండ ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రవ్యాప్తంగా రాబోయే 72 గంటల్లో అత్యధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రంగాలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాదు లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో భారీ వర్షాల సూచన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల అధికారులు, సిబ్బంది ప్రజలు రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీలు లేదని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి తక్షణమే సెలవులన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాల సందర్భంగా తక్షణ సమాచారం కోసం అన్ని జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ను ముందే గుర్తించి అక్కడి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలు తాగునీరు, వసతి, భోజనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కంట్రోల్ రూమ్ లను అప్రమత్తం చేసి 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు విపత్తు పరిస్థితులలో వారి వద్ద ఉండే విపత్తు నిర్వహణ నిధులను వినియోగించాలని, ప్రజలకు సహాయం చేయడానికి వెనకాడవద్దని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్తు అంతరాయం ఏర్పడినా, ట్రాన్స్ఫార్మర్స్, లైన్లు పనిచేయకపోయినా తక్షణమే పునరుద్ధరించేలా మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటి శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అత్యధిక వర్షపాతం కురిసేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఆయా జిల్లా కలెక్టర్లు ముందే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకుగాను ఆ జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మందులు, చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా పోలీస్ క్షేత్రస్థాయిలో పనిచేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఎఫ్ఎం రేడియో ద్వారా అలెర్ట్ లు ఇవ్వాలని, టీవీ, మీడియా ద్వారా సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరైనా ప్రజలను భయపెట్టే తప్పుడు వార్తలు రాస్తే తగు చర్య తీసుకునే విధంగా ఉండాలని, అంతేకాక సరైన సమాచారం ఎప్పటికప్పుడు మీడియాకు అందించేలా చూడాలని సమాచార శాఖను ఆదేశించారు.

నీటిపారుదల శాఖ ఆయా ప్రాజెక్టుల వద్ద ఇరిగేషన్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో సమాచారం ఇవ్వాలన్నారు. సాధ్యమైనంతవరకు ప్రజలు భారీ వర్షాలలో ఇండ్ల నుండి బయటికి రాకుండా ఉండాలని కోరారు. అవసరమైతే పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విధంగా విద్యాశాఖ తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఐటీ ఉద్యోగులు ఇళ్ల నుండే పని చేసే విధంగా చూడాలన్నారు. ఎన్టీఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేసి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎయిర్ లిఫ్టింగ్ కు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల కాజ్ వే ల వద్ద ప్రమాదాలు జరగకుండా హోంగార్డులను, బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పొంగి ప్రవహించే వాగులు, వంకలు, లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ఎవరు దాటే ప్రయత్నం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. తెగడానికి ఆస్కారం ఉన్న చెరువులు, కుంటల ను ముందే గుర్తించి తక్షణమే వాటిని పటిష్టం చేయాలని తెలిపారు. కుండపోతగా కురిసే వర్షాన్ని సైతం తట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రానున్న 48 గంటలు, 72 గంటలు, అలాగే ఈ నెల 18వ తేదీ



వరకు వివిధ జిల్లాల్లో కురిసేందుకు అవకాశం ఉన్న వర్షపాతం, వాతావరణ శాఖ హెచ్చరికలను వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, డిజిపి జితేందర్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, దేవరకొండ ఏసిపి మౌనిక, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పొదుపు సంఘాలతోనే ఆర్థిక ప్రగతి

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బెనర్జీ



**గరిడేపల్లి,ఆగస్టు12,(ప్రజా జ్యోతి):**

సభ్యుల పరస్పర సహకారంతో పొదుపు సంఘాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయని జిల్లా ప్రాజెక్టు (డిపిఎం) మేనేజర్ బెనర్జీ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాఖ్య ప్రత్యేక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలపైన వృద్ధ మహిళలను,విభిన్న ప్రభావంతులు (పిడబ్ల్యుడి),కిషోర్ బాలిక సంఘా లను (15 నుంచి 18 సంవత్సరా లోపు)బయట సంఘం ఉన్న మహిళలను గుర్తించి పాత లేదా కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 31 వరకు ప్రతి గ్రామ పంచాయతీ లో విఓఏలు డోర్ టు డోర్ సర్వే చేసి పై నాలుగు కేటగిరీలకు సంబంధించిన మెంబర్స్ ఎవరు కూడా సంఘం బయట ఉండకుండా చూడాలన్నారు. అలాగే బ్యాంకు లింకేజీ,శ్రీనిధి అర్హత ఉన్న సంఘాలకు లోన్ ఇప్పించి,తిరిగి చెల్లింపులు చేస్తూ ఉండేటట్లు చూడాలన్నారు. ఈ సమావేశం ఏపీఎం డి.అజయ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి,కోశాధికారి రజియా బేగం, కార్యదర్శి గంగమ్మ,స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ జ్యోతి,సీసీలు చిన్న, సుజాత,సరిత,దుర్గ,కవిత మరియు అన్ని సంఘబంధాల ప్రెసిడెంట్ లు మరియు విఓఏ లు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కోదాడ టౌన్ ,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):**

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి న సంఘటన కోదాడ పట్టణ శివారులోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం శీతల తండాకు చెందిన ఇస్లావత్ హీరు (44) కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శు భకార్యానికి తన ద్విచక్ర వాహనం మైన టీవీఎస్ ఎక్సెల్ వేసుకొని వస్తున్న క్రమంలో పట్టణంలోని హుజూర్నగర్ ఫ్లైఓవర్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో హీరు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు హృదయాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్ తెలిపారు.

# నారపాక అంజి ని పరామర్శించిన ఇరిగి రామన్న

**చండూరు ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి):**

చండూరు మండలం లోని నేర్మట గ్రామానికి చెందిన నారపాక అంజిబాబు ఇటీవల ఆకస్మికంగా అపెండైటిస్ రావడంతో నల్గొండలోని ఐకాన్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందినారు. అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇరిగి రామన్న అంజిబాబు స్వగృహం వెళ్లి అతని పరామర్శించడం జరిగింది. అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించి, మన ధైర్యాన్ని నింపారు.



# గ్రంథాలయల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు ..ప్రిన్సిపల్ రవికుమార్



**నాగార్జునసాగర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబా పూలే గురుకులంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు అనంతరం డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్,చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ దినోత్సవ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు,ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన పుస్తక భాండాగారాన్ని గ్రంథాలయ ద్వారా విద్యార్థులు విజ్ఞానము పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు,అలాగే పాఠశాల గ్రంథాలయ అధికారి బాలకృష్ణ,మాట్లాడుతూ విద్యార్థుల స్థాయి నుంచి గ్రంథాలయం నుండి విలువైన పుస్తకాలను చదివి ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోగలుగుతారని అన్నారు,ప్రతి ఒక్క విద్యార్థి కూడా గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏటీపీ,సంతోష్ కుమార్, సరిత,పాఠశాల, కళాశాల,ఉపాధ్యాయులు ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల కన్నీరు విప్లవ అగ్నిగా మారుతుంది

## ఎంజి యూనివర్సిటీ నాయకుడు నవీన

**నార్కట్ పల్లి, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి ):**

మంగళవారం చలో గాంధీ భవన్ బయలుదేరుతున్న విద్యార్థులను నార్కట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. నిరుద్యోగుల గుండెల్లో దీపం వెలిగించి, ఆ దీపాన్ని ఆపడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసుల ముందుకు నెట్టారని, మహాత్మ గాంధీ యూనివర్సిటీ బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ అన్నారు. మంగళవారం రోజున 6 గంటలకు అక్రమంగా ఇంటి వద్ద అరెస్ట్ చేసి నార్కపల్లి పోలీస్ స్టేషన్ తరలించారని పత్రికా సమావేశాలు తెలిపారు. నిరుద్యోగుల సమస్యలను కాలరాస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం అన్నారు. నిరుద్యోగుల ఆశలతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే ఆశయాలను కుదిపేస్తుందని, ఈ ద్రోహానికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. రాష్ట్రం నలుమూలల నుండి యుక్తి, యవ్వనం రగులుతుందని, హక్కుల కోసం చేసిన పోరాటం ఎప్పటికీ నెరవేరేదని, అక్రమ అరెస్టులు మరియు దామనాలు ఎప్పుడు చరిత్రలో ఓటమి చెందిన మన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులుగా మాకు ఒకే ఒక లక్ష్యం నిరుద్యోగ హక్కులు తెలిపే వరకు పోరాడుతామన్నారు. మా నినాదం ద్రోహి ప్రభుత్వానికి అద్దె దింపే వరకు విశ్వవిద్యాలయం వేదిక ద్వారా నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిరుద్యోగ విప్లవం ఆఖరి ఊపిరి వరకు కొనసాగుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# అమ్మవార్లకు శ్రావణ పూజలు నిర్వహించిన కళ్లెం సురేందర్ రెడ్డి

**చండూరు ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి):**

శ్రావణమాసం పురస్కరించుకుని చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు (లకినేనిగూడెం) గ్రామంలో గల శ్రీ ముత్యాలమ్మ, ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా నాయకులు (తెలంగాణ ఉద్యమకారులు) కళ్లెం సురేందర్ రెడ్డి-సుజాత దంపతులు. దేవాలయ పూజారి పున్న వేణు పంతులు సహస్రనామార్చన, కుంకుమార్చన నిర్వహించారు. పిండి వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ దేవతల ఆశీస్సులు అందరికీ ఉండి, పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాశం నర్సిరెడ్డి, పూజారి పున్న వేణు పాల్గొన్నారు.



# 17న రాష్ట్ర యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు 'జక్కిడి శివచరణ్ రెడ్డి' వివాహం

## సీఎం రేవంత్ రెడ్డికి పెండ్లి పత్రిక అందజేసిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ప్రసన్న దంపతులు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, తన కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచ రణ్ రెడ్డి – దివ్య రెడ్డిల వివాహ మహోత్సవానికి రావాలని ఆహ్వానించారు టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ప్రసన్న దంపతులు. జక్కిడి ప్రసన్న రెడ్డి – ప్రభాకర్ రెడ్డి కుమారుడైన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి – దివ్య రెడ్డిల వివాహం ఈనెల 17వ తేదీన శంషాబాద్ జిఎంఆర్ అరేన లో జరగనున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జక్కిడి కుటుంబ సమేతంగా కలిసి వివాహానికి ఆహ్వానించారు.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

## వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెరిలైజేషన్ చేయాలి

## కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం

## సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజు రోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు– ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు–ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఢిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు–, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# పశువుల వైద్యశాలలో మెడిసిన్ శూన్యం

## గత మూడు నెలలుగా వైద్య సిబ్బందికి అందని వేతనాలు





**చండూరు ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి):**

నల్గొండ జిల్లా చండూరు మండలంలో సంచార పశు వైద్యశాలలు మారుమూల గ్రామాలకు వెళ్లి రైతుల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నాయి ఇలా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంచార వైద్యశాలలు 1962 సేవలను రైతులు పాడి సంపద పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడింది కానీ గత కొన్ని నెలలుగా మందుల కొరత వల్ల సిబ్బంది అనారోగ్యంగా ఉన్న పశువులను పరీక్షించి మందులు లేవని బయటకు రాసి తెచ్చుకోవాలని చెప్తున్నారు దీనివల్ల రైతులు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం పట్టించుకోని తొందరగా మందులు ఇవ్వాలని అలాగే సంచార వైద్యశాల సిబ్బందికి వేతనాలు కూడా అందించాలని కోరుతున్నారు.

### గొర్రెల కాపరి వట్టి అయ్యన్న మాట్లాడుతూ

మాకు 100కు పైగా గొర్రెలు ఉన్నాయి మా గొర్ల కు అనారోగ్యం రావడంతో అంబులెన్స్ 1962 కి ఫోన్ చేశాం అంబులెన్స్ వాళ్ళు వచ్చి మా గొర్ల ను చూసి వీటికి సూది లేయాలి మందులు పెట్టాలి మా దగ్గర మందు లేవని అంబులెన్స్ వాళ్ళు చెప్తున్నారు. చిట్టి రాసి మమ్ములను తెచ్చుకోమంటున్నారు ఇంత దూరం వచ్చి ఏం సూదిలేస్తలేరని మేము సిబ్బంది వాళ్లని అడిగితే మాకు ప్రభుత్వం నుండి చాలా రోజుల నుంచి మందులు వస్తలేవు అని వాళ్ళు చెబుతున్నారు. మాకు సూదులు మందులు అందే విధంగా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను అని అన్నారు.

### పశువుల కాపరి ఉంగరం నరసింహ మాట్లాడుతూ

మా ఎద్దు గత మూడు రోజులుగా అనారోగ్యం తో బాధపడుతుండడంతో నేను 1962 సంచార వైద్యశాలకు సమాచారం అందించాను అంబులెన్స్ వచ్చి ఆవును పరీక్షించారు. ఆవుకు సూదులు వేయాలి మందులు తెచ్చుకోమని మాకే చిట్టి రాసి ఇచ్చారు. మమ్మల్ని మెడికల్ షాప్ కి పోయి మందులు తెచ్చుకోమని చెప్తున్నారు ఎందుకు ప్రశ్నించగా మాకు మందులు కొన్ని నెలలుగా రావడంలేదని అంబులెన్స్ సిబ్బంది చెప్తున్నారు మాకు దీనివల్ల సరిగ్గా వైద్యం అందుతలేదు ఇప్పటికైనా మాకు సరైన వైద్యం అందాలి అని అన్నారు. 1962 సంచార వైద్యశాలకు సమాచారం అందించాను అంబులెన్స్ వచ్చి ఆవును పరీక్షించారు. ఆవుకు సూదులు వేయాలి మందులు తెచ్చుకోమని మాకే చిట్టి రాసి ఇచ్చారు. మమ్మల్ని మెడికల్ షాప్ కి పోయి మందులు తెచ్చుకోమని చెప్తున్నారు ఎందుకు ప్రశ్నించగా మాకు మందులు కొన్ని నెలలుగా రావడంలేదని అంబులెన్స్ సిబ్బంది చెప్తున్నారు మాకు దీనివల్ల సరిగ్గా వైద్యం అందుతలేదు ఇప్పటికైనా మాకు సరైన వైద్యం అందాలి అని అన్నారు.

### డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ

గత మూడు సంవత్సరాలుగా సంచార పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్నాను అని అన్నారు. గత కొన్ని నెలలుగా సరిగా మెడిసిన్ ఇండెంట్ రావడం లేదు మూడు నెలల నుంచి అసలే రావడం లేదు. మాకు జీతాలు కూడా సరైన సమయానికి ఇవ్వడం లేదు మేము కాల్ వచ్చిన వెంటనే రైతుల పశువుల వద్దకే వెళ్లి వాటిని పరీక్షించి మెడిసిన్ ఇవ్వాల్సి ఉంటుంది కానీ నష్ట మా వద్దా ఎలాంటి ఇండెంట్ మెడిసిన్ లేకపోవడం కారణంగా రైతుల పై పిస్క్రిప్షన్ చేయాల్సి వస్తుంది దీనివల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1962 సంచార పశువైద్యశాల మెడిసిన్ పంపించాలని అలాగే సిబ్బందికి జీతాలు చెల్లించాలని తెలియజేస్తున్నాను అని డాక్టర్ తెలిపారు.

